## మల్లికార్జున్ మరో రికార్డు

- న్యూవర్జిన్ ఏఎల్‌డీ 5,800 మీటర్ల పర్వతం అధిరోహణ
- రెండేళ్లలో మూడు పర్వతాలు ఎక్కి సత్తాచాటిన ఎల్లికల్ వాసి



పర్వతంపై జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న మల్లికార్జున్

**కల్వకుర్తిరూరల్:** పర్వతారోహణలో తనకు తానే సాటి అని నిరూపించుకుంటున్నాడు గుమ్మకొండ మల్లికార్జున్. ఇతనిది నాగర్‌కర్నూల్ జిల్లా, కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామం. ఇప్పటికే మూడు పర్వతాలను అధిరోహించిన అతను నార్త్ సిక్కిం, చైనా సమీపంలో ఉన్న న్యూవర్జిన్ ఏఎల్‌డీ 5,800 మీటర్ల పర్వతాన్ని అధిరోహించి కొత్త రికార్డు సృష్టించాడు. పర్వతారోహణకు 22మంది వెళ్లగా మల్లికార్జున్‌తో పాటు మరో 18మంది మాత్రమే లక్ష్యాన్ని చేరుకున్నారు. రెండు సంవత్సరాలలో మూడు పర్వతాలను అధిరోహించాడు. 2018 సెప్టెంబర్ 22న హిమాచల్‌ప్రదేశ్‌లోని భృగులేక్ పర్వతం 14,300 ఫీట్లు, 2019 రిపబ్లిక్ డే సందర్భంగా కేదార్‌కాంత్ 12,500అడుగులు, 2020 ఆగస్టు 15న లడక్‌లోని అతి ఎత్తైన పర్వతాన్ని అధిరోహించాడు. చిన్న వయస్సులోనే మల్లికార్జున్ సత్తా చాటుతుండటంతో పలువురు అతన్ని అభినందిస్తున్నారు. తనకు సహకరించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**VBIT**

**Gummakonda Mallikarjun successfully completed mount new Vergin Peak China border North Sikkhim India.**

# న్యూ వర్జిన్ పర్వతాన్ని అధిరోహించిన మల్లికార్జున్



మౌంటెన్‌పై పతాకంతో మల్లికార్జున్

కల్వకుర్తి రూరల్, మే1: కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామానికి చెందిన గుమ్మకొండ మల్లికార్జున్ చైనా బార్డర్ సమీపంలోని న్యూ వర్జిన్ ఏఎల్‌డీ మౌంటెన్‌ను అధిరోహించి మరో ఘనతను సాధించాడు. యువ పర్వతారోహకుడు మల్లికార్జున్ ఇప్పటికే మూడు పర్వతాలు అధిరోహించగా ఇప్పుడు ఈ పర్వతాన్ని అధిరోహించినట్లు శనివారం తెలిపారు. ఈ పర్వతారోహణకు మొత్తం 22మంది వెళ్లగా మల్లికార్జున్‌తోపాటు 17మంది మాత్రమే అధిరోహించి జాతీయ జెండాను ప్రదర్శించినట్లు మల్లికార్జున్ పేర్కొన్నారు. పర్వతారోహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

VBIT

**Gummakonda Mallikarjun successfully completed mount new Vergin Peak China border North Sikkhim India.**



# మల్లికార్జున్ సరికొత్త రికార్డు

**కల్వకుర్తి, వెలుగు:** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామానికి చెందిన యువ పర్వతారోహకుడు గుమ్మకొండ మల్లికార్జున్ మరో ఘనత సాధించాడు. ఇప్పటికే మూడు పర్వతాలను అధిరోహించిన మల్లికార్జున్ శుక్రవారం నార్త్ సిక్కిం చైనా బార్డర్ సమీపంలోని 5,800 మీటర్ల మౌంటెన్ న్యూ వర్జిన్ ఏఎల్‌డీని ఎక్కి సరికొత్త రికార్డు సృష్టించాడు. పర్వతారోహణకు మొత్తం 22 మంది వెళ్లగా మల్లికార్జున్‌తో పాటు మరో 18 మంది టార్గెట్‌ను రీచ్ అయ్యారు. మల్లికార్జున్ 2018 సెప్టెంబర్ 22న హిమాచల్ ప్రదేశ్ లోని బ్రిగు లేక్(14,300 ఫీట్లు) 2019 జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా కేదార్ కాంత (12,500 అడుగులు) పర్వతాలను అధిరోహించాడు. 2020 ఆగస్టు 15 న లడక్ లో అతి ఎత్తైన శిఖరాన్ని కూడా అధిరోహించాడు.

VBIT

**Gummakonda Mallikarjun successfully completed mount new Vergin Peak China border North Sikkhim India.**

# పర్వతాన్ని అధిరోహించిన జిల్లా వాసి

**కల్వకుర్తి, న్యూస్‌టుడే :** చైనా సరిహద్దు సిక్కింలోని ఏ.ఎల్.డి మౌంటెన్‌లోని ఎత్తయిన పర్వతాలను అధిరోహించి యువకిశోరం గుమ్మకొండ మల్లికార్జున్ మరో ఘనతను చాటారు. శనివారం సాయంత్రం వరకు మౌంటెన్‌లో ఎత్తయిన పర్వతాన్ని సుమారు 18000 అడుగులు ఎక్కి జాతీయ జెండాను ఎగరవేశారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 22 మంది పర్వతాధిరోహణకు గత నెల వెళ్లారు. సిక్కింలో పది రోజుల శిక్షణ తీసుకున్నారు. వారిలో 18 మంది చివరి శిఖరం వరకు చేరుకొని విజయం సాధించారు. జిల్లాలోని కల్వకుర్తి మండల పరిధి ఎల్లికల్ గ్రామానికి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి మల్లికార్జున్‌కు పర్వతాధిరోహణ ఇది మూడోసారి. దాతల సహకారంతో పర్వతాధిరోహణకు వెళ్లారు.



పర్వతంపై జాతీయ జెండాతో మల్లికార్జున్

VBIT

**Gummakonda Mallikarjun successfully completed mount new Vergin Peak China border North Sikkhim India.**

# న్యూ వర్జిన్ పర్వతాన్ని అధిరోహించిన మల్లికార్జున్

కల్వకుర్తి రూరల్, మే1: కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామానికి చెందిన గుమ్మకొండ మల్లికార్జున్ చైనా బార్డర్ సమీపంలోని న్యూ వర్జిన్ ఏఎల్‌డీ మౌంటెన్‌ను అధిరోహించి మరో ఘనతను సాధించాడు. యువ పర్వతారోహకుడు మల్లికార్జున్ ఇప్పటికే మూడు పర్వతాలు అధిరోహించగా ఇప్పుడు ఈ పర్వతాన్ని అధిరోహించినట్లు శనివారం తెలిపారు. ఈ పర్వతారోహణకు మొత్తం 22మంది వెళ్లగా మల్లికార్జున్‌తోపాటు 17మంది మాత్రమే అధిరోహించి జాతీయ జెండాను ప్రదర్శించినట్లు మల్లికార్జున్ పేర్కొన్నారు. పర్వతారోహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



మౌంటెన్‌పై పతాకంతో మల్లికార్జున్

VBIT

**Gummakonda Mallikarjun successfully completed mount new Vergin Peak China border North Sikkhim India.**


VBIT
Gummakonda Mallikarjun successfully completed
mount new Vergin Peak China border North Sikkhim India.